# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906,తేది.17-09-2001 )
తెలంగాణ సర్కిల్ బ్రాంచ్,
డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500 027.సెల్.9440064440

సర్క్యులర్ నెం.1 తేది. 04-01-2017

## కృతజ్ఞతలు

**డియర్ కామ్రేడ్స్,**

బి.ఎస్.ఎన్.ఎల్,. కార్మికులందరికి ఎన్.ఎఫ్.టి.ఇ., బి.ఎస్.ఎన్.ఎల్. తెలంగాణ సర్కిల్ యూనియన్ తరఫున నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.

ది. 27, 28 డిసెంబర్, 2016లలో హైదరాబాద్ నగరములో జరిగిన 5వ సంయుక్త రాష్ట్ర మహా సభలకు 23 జిల్లాల నుండి సుమారు 750 పైచిలుకు ప్రతినిధులు హాజరైనారు. ముఖ్యముగా హైదరాబాద్ జిల్లా కామ్రేడ్స్ విశేష కృషి వలన ఈ సమావేశాలు ఘనంగా జరిగినవి. ఆహ్వాన సంఘం వారు మంచి భోజనము మరియు వసతి కల్పించిన తీరు - అందరి ప్రశంసలు మరియు మన్ననలను పొందగలిగింది. వారందరికి పేరు పేరున ధన్యవాదములు తెలిజయేస్తున్నాను. తెలుగు రాష్ట్రాలలో ఈ సమావేశములు ప్రత్యేక స్థానాన్ని పొందడమే కాకుండా - చరిత్రలో మరిచి పోలేని సమావేశాలుగా ఉంటాయి అనడం అతిశయోక్తి కాదు.

తేది. 27-12-2016న, ఉదయం 10.00 గంటలకు జాతీయ జెండాను కా॥ మలిశెట్టి జనార్ధన రావు గారు మరియు ఎన్.ఎఫ్.టి.ఇ. జెండాను కా॥ చందేశ్వర్ సింగ్, ప్రధాన కార్యదర్శి ఎగుర వేయడంతో సమావేశాలు ప్రారంభమైనవి. ఈ సమావేశాలకు కా॥ రమణ మూర్తి సి.హెచ్.క్యూ. ఉపాధ్యక్షులు మరియు కా॥ కె. అంజయ్య, సి.హెచ్.క్యూ కార్యదర్శి గార్లు హాజరైనారు.

కా॥ ఆంజనేయులు, రాష్ట్ర అధ్యక్షుల గారి అధ్యక్షతన ప్రారంభమైన సబ్జెక్టు కమిటిలో రాష్ట్ర కార్యదర్శి కా॥ చంద్రశేఖర్ రావు గారు, వార్షిక నివేదిక మరియు జమాఖర్చులను సభలో ప్రవేశపెట్టినారు. సభలో కొద్దిపాటి చర్చ తర్వాత వీటిని సభ ఆమోదించినది.

సాయంత్రం జరిగిన బహిరంగ సమావేశమునకు కా॥ చందేశ్వర్ సింగ్, ప్రధాన కార్యదర్శి మరియు శ్రీ యల్. అనంతరామ్, సి.జి.యం. తెలంగాణ సర్కిల్ గార్లు పత్యేక ఆహ్వానితులుగా హాజరై - బి.ఎస్.ఎన్.ఎల్. సంస్థ అభివృద్ధి మరియు కార్మికుల పాత్రపై వారి సందేశాలను ఇచ్చారు.

ఈ సమావేశానికి (1) ఎస్.ఎన్.ఇ.ఎ (2) ఎ.ఐ. బి.ఎస్.ఎన్.ఎల్. ఇ.ఎ (3) ఎ.ఐ.జి.టి.ఇ.ఒ.ఎ. (4) సేవా మరియు బి.టి.ఇ.యు నాయకులు హాజరై తమ సందేశాలనిచ్చారు. ఆ తదుపరి సభ ప్రస్తుత ఎ.పి. సర్కిల్‌ను తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ సర్కిళ్ళుగా విభజించడానికి సంబంధించిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడముతో మొదటి రోజు సమావేశాలు ముగిశాయి.

ది. 28-12-2016న రెండు రాష్ట్రాలకు విడివిడిగా ఎన్నికలు నిర్వహించినారు. రెండు రాష్ట్రాలకు కార్యవర్గములు ఏకగ్రీవముగా ఎన్నుకోబడడం కోసమెరుపు. తెలంగాణ రాష్ట్రానికి కా॥ టి. నరేందర్ అధ్యక్షులుగా, కా॥ ఎ. రాజమౌళి కార్యదర్శిగా మరియు కా॥ పి. పరంజ్యోతి కోశాధికారిగా, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కా॥ కొండలరావు అధ్యక్షులుగా, కా॥ సి.హెచ్. చంద్రశేఖర్ రావు కార్యదర్శిగా మరియు కా॥ సుబ్బారావు గారు కోశాధికారిగా ఎన్నిక కాబడినారు.

చివరగా ఆహ్వాన సంఘం చైర్మన్ కా॥ టి. నరేందర్ వందన సమర్పణతో సమావేశాలు ఘనంగా ముగిశాయి.

**ముఖ్యాంశములు**

1. సర్కిల్‌లోని ఆస్తులు, లావాదేవీలు 52 : 48 నిష్పత్తిలో విభజించుట జరుగును.
2. తెలంగాణ సర్కిలుకు వెబ్‌సైట్, లెటర్‌ప్యాడ్ తయారు చేయటం జరుగుచున్నది.
3. సర్కిల్ కార్యవర్గ సభ్యులు, జిల్లా బ్రాంచ్‌కార్యదర్శులు విధిగా తమ చిరునామాలు టెలిఫోన్ నెంబరు వెంటనే సర్కిల్ యూనియన్‌కు పంపించగలరని విజ్ఞప్తి.
4. తెలంగాణ సర్కిల్ ఒక పత్రికను విడుదల చేయుటకు సన్నాహాలు చేస్తున్నది. కావున మీ అభిప్రాయాలు తెలుపుగలరు.
5. మన సర్కిల్ ఆర్థికంగా "0" బడ్జెట్‌తో ప్రారంభమగునని తెలుస్తున్నది. కావున ఆర్థిక సహాయానికి మీ అందరి సహకారాన్ని కోరుచున్నాను.
6. సర్కిల్ హెడ్ క్వార్టర్స్‌లో రెండు నెలలకు ఒక సారి సెక్రటేరియట్ మీటింగ్ పెట్టాలని, ప్రతి నాలుగు నెలలకు ఒక సారి సర్కిల్ కార్యవర్గ సమావేశాలు జరపాలని ఆలోచనలో వున్నది. కావున మీ అభిప్రాయాలు తెలియజేయగలరు.
7. మన ఆల్ ఇండియా యూనియన్ కార్యవర్గ సమావేశములు తేది. 13-02-2017 నుండి 14-02-2017 వరకు కాలికట్ (కేరళ)లో నిర్వహించబడుచున్నవి.

**సమస్యలు**

1. మూడవ వేతన ఒప్పందం (నాన్ ఎగ్జిక్యూటీవ్) గూర్చి మేనేజ్‌మెంట్ ఒక కమిటీని వేసింది. ఇది కంటి తుడుపు మాత్రమే. ఎందుకంటే డి.పి.ఇ. గైడ్‌లైన్స్ ఇంతవరకు రాలేదు. అది వచ్చిన తర్వాతనే కమిటీ పనిచేస్తుందని తెలిపారు. బి.ఎస్.ఎన్.ఎల్.లో నాన్ ఎగ్జిక్యూటీవ్‌లకు సంబంధించిన రెండు గుర్తింపు యూనియన్లు ఉన్నవి. కనీసం మేనేజ్‌మెంట్ వారితో చర్చించకుండా ఏక పక్ష నిర్ణయం చేసింది. దీనికి మన కేంద్ర యూనియన్ మేనేజ్‌మెంట్‌కు తమ నిరసన తెలియజేసింది.

2. 2015 - 16 నకు పి.ఎల్.ఐ. గూర్చి కమిటీ సమావేశములు జరగవలసి వుంది.

3. తేది. 01-01-2017 నుండి ఐ.డి.ఎ. 0.8% తగ్గినది. అంటే 120.3% - 0.8%= 119.5% ఐ.డి.ఎ. తేది. 01-01-2017 నుండి వర్తిస్తుంది.

4. టెలికం టెక్నీషియన్ (టి.ఎం.) పరీక్ష నిర్వహించుటకు కార్పోరేట్ ఆఫీస్ ఉత్తర్వులు ఇచ్చింది. ఇవి ఖాళీలు వున్న జిల్లాలోనే నిర్వహించబడును. పరీక్ష తేదీలు నిర్ణయించాల్సి వున్నది.

5. తేది. 17-07-2016న జె.ఎ.ఒ. పరీక్ష జరిగినది. దానిలో కొన్ని తప్పులు ఉన్నాయని మేనేజ్‌మెంట్‌తో చర్చించగా ఎక్స్‌పర్ట్ కమిటీని నియమించుట జరిగింది. ఇప్పుడు ఆ కమిటీ తన సిఫార్సులను డైరెక్టర్ హెచ్.ఆర్.కు సమర్పించుట జరిగినది. కమిటీ వివరాలు రావలసినయున్నది.

6. జిల్లా కార్యదర్శులకు విజ్ఞప్తి - మీ మీ జిల్లాలలో ఉన్న రూల్-8 ట్రాన్స్‌ఫర్లు ఆంధ్రా సర్కిల్‌కు వెళ్ళేవారి వివరాలు, మరియు రూల్ -9లో వెళ్ళి తిరిగి వచ్చి మళ్ళీ రూల్-8కు దరఖాస్తు చేసిన వారి వివరాలు సర్కిల్ యూనియన్‌కు తెలియజేయగలరు.

తెలంగాణ రాష్ట్ర సర్కిల్‌లో బి.ఎస్.ఎన్.ఎల్.ను మరియు మన యూనియన్‌ను అభివృద్ధి చేయుటకు మీ అందరి సహాయ సహకారాలు కోరుచున్నాను.

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - బి.ఎస్.ఎన్.ఎల్. జిందాబాద్**

**విప్లవాభివందనములతో...**

మీ విధేయుడు

**(ఎ. రాజమౌళి)**

సర్కిల్ కార్యదర్శి

ఎన్.ఎఫ్.టి.ఇ. తెలంగాణ సర్కిల్